

-దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం

-గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

-ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# దేశరక్షణలో హైదరాబాద్ కీలకం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి

## సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ

### తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని లేఖలో పేర్కొన్న సీఎం

ప్రాజెక్టుపై కిషన్‌రెడ్డిని, ప్రధానిని కలిసిన విషయాన్ని గుర్తుచేసిన రేవంత్

మెట్రో విస్తరణకు ఐదు కారిడార్ల ప్రతిపాదలను చేశామని వివరణ

తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని లేఖలో పేర్కొన్న సీఎం

2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి 9 పేజీల లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరులో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా మీ బాధ్యతను గుర్తు చేయడం కోసం లేఖ' అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్న వ్యాఖ్యలు పూర్తి బాధ్యతారాహిత్యమని, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ మెట్రో ఫేజ్, ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ ఏపీలోని బందరు సీ పోర్టుకు గ్రీన్ ఫీల్డ్ రహదారి కీలకమని అన్నారు. వాటి నిర్మాణాలకు సంబంధించి అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు.

3వ పేజీలో...

## బిజెపికి ఇక నూకలు చెల్లినట్లే

ప్రజల నమ్మకాన్ని కోల్పోతున్న మోడీ

కాంగ్రెస్ నేత మల్లు రవి



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28 : కేంద్రంలో మోడీకి వ్యతిరేకంగా మిషన్ మొదలయ్యిందని...ఇక బిజెపి ఆటలు సాగవని కాంగ్రెస్ సీనియన్ నేత మల్లు రవి అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న మోడీకి ప్రజలు గుణపాఠం చెప్పడం ఎంతో దూరం లేదన్నారు. బిజెపి దేశానికే కాదు... రాష్ట్రాలకు కూడా ఏమీ చేయలేదని ప్రజలు కూడా గుర్తించారని అన్నారు.

2వ పేజీలో...

## హరీష్ రావుపై కేసు నమోదు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై మరో కేసు నమోదు అయింది. బాచుపల్లి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. హరీష్‌రావు, ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏ -1 గా వంశీ కృష్ణ, ఏ -2 గా హరీష్‌రావు, ఏ-3 సంతోష్‌కుమార్, ఏ-4గా పరుశురాములు పేర్లు చేర్చారు. బీఎస్ఎన్ యాక్ట్‌ప్రకారం కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష



## 2న ఉపరాష్ట్రపతి పర్యటన

3వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28 : మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

ప్రజల్లోకి బడ్జెట్‌ను తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే

చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28 : సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌కు రూపకల్పన చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది.



2వ పేజీలో...

## అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

-ముంబై, హైదరాబాద్‌లకు దీటుగా అమరావతి

-గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం

-అదో డ్రాపవుట్ ప్రభుత్వం అంటూ ఎద్దేవా

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28: రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి గా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు,పోలవరం ప్రాజెక్టు కోసం రూ.6,705 కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి పయ్యావుల మాట్లాడుతూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని..



బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల

రూ. 3.22 లక్షల కోట్లతో

## ఏపీ వార్షిక బడ్జెట్

2వ పేజీలో...

## మూడు రాష్ట్రాల్లో హిమపాతం

-మంచుతో కప్పకుపోయిన రోడ్లు

-ఉత్తరాఖండ్‌లో మంచు చరియల కింద 57 మంది కార్మికులు



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28: దేశంలోని మూడు రాష్ట్రాల్లో భారీగా మంచు కురుస్తోంది. జమ్ముకశ్మీర్ , హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ లలో మంచు తీవ్రంగా ఉన్నది. ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. ఎక్కడ చూసినా మంచు దిబ్బలే దర్శనమిస్తున్నాయి. కనుచూపువేర శ్వేత వర్ణం అలుముకుంది. అక్కడ రోడ్లన్నీ శ్వేతవర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హిమపాతం పేరుకుపోవడంతో అధికారులు పలు రహదారుల్ని మూసివేశారు. జమ్ముకశ్మీర్‌లో ఎడతెరిపిలేకుండా మంచు కురుస్తోంది.

2వ పేజీలో...



అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. సవాళ్లను ఎదుర్కోవడంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధాని ని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు. తన ప్రసంగంలో మొదట గత పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని వివరించిన మంత్రి పయ్యావుల కేశవ్ ,ఆ తరువాత రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలను వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల రాష్ట్రం ఏ మేరకు నష్టపోయిందో, అభివృద్ధిలో ఎలా తిరోగమనం చెందిందో తెలిపారు. ఇదిలా ఉండగా.. తన బడ్జెట్ప్రసంగంలో డ్రాప్ అవుట్స్ కాన్సెప్ట్‌తో ఆకట్టుకున్నారు మంత్రి. గత ప్రభుత్వంలో స్కూళ్లల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్సే కాదు.. చాలా రంగాల్లో డ్రాప్ అవుట్స్ జరిగాయన్నారు. పరిశ్రమలు డ్రాప్ అవుట్ అయ్యాయని.. రాష్ట్రం నుంచి ఉద్యోగాలు డ్రాప్ అవుటయ్యాయని... పేదలకు ఉపాధి డ్రాప్ అవుట్ అయిందని వెల్లడించారు. గత ప్రభుత్వ పాలకులు ఇప్పుడు ఓటమితో.. సభకు రాకుండా.. అసెంబ్లీ నుంచి కూడా డ్రాప్ అవుట్ అయ్యారని సెటైర్ విసిరారు. వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలు ప్రజా జీవితం నుంచి శాశత్వంగా డ్రాప్ అవుట్ అయ్యే రోజులు అతి త్వరలోనే ఉన్నాయంటూ పయ్యావుల కేశవ్ ఛలోక్తులు విసిరారు. అలాగే బడ్జెట్ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పేర్లను మంత్రి ప్రస్తావించారు. ఆయా సందర్భాల్లో వారు మాట్లాడిన కామెంట్లను.. తీసుకుంటున్న చర్యలను ప్రసంగంలో తెలిపారు. చెత్త పన్నుపై అయ్యన్న కామెంట్లు గుర్తు చేయడంతో అప్పటి అయ్యన్న కామెంట్లను సభ్యులు చర్చించుకున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రతిపక్షంలో ఉండగా చెత్త పన్ను వేసిన గత పాలకులపై చేసిన కామెంట్లు సంచలనం సృష్టించాయని మంత్రి తెలిపారు. అప్పులనే కాదు.. చెత్తను వారసత్వంగా ఇచ్చింది గత ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. చెత్త పన్ను వేయడమే కాకుండా.. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఎత్తకుండానే వైసీపీ ప్రభుత్వం వెళ్లిపోయిందంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. అలాగే స్వర్గీయ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ. 2కే కిలో బియ్యం పథకం గురించి కూడా పయ్యావుల బడ్జెట్‌లో ప్రస్తావించారు. కాలే కడుపునకు పట్టెడన్నం పెట్టేందుకు ఎన్టీఆర్ రూ. 2కే కిలో బియ్యం పథకం ప్రారంభిం చారని గుర్తుచేశారు. ఆ సంక్షేమ పథకమే జాతీయ స్థాయిలో చట్టంగా మారిందని... అదే ఆహార భద్రత చట్టమని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఇకపోతే బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా ఉన్నాయి. నైపుణ్యాభివృద్ధి శిక్షణశాఖకు రూ.1,228 కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు,ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు,ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు, అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు, గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు, జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు,ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.8,785 కోట్లు,యువజన, పర్యటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు, గృహ మంత్రిత్వ శాఖకు రూ.8,570 కోట్లు, తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు, మద్యం, మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు, జల్ జీవన్ మిషన్ కోసం రూ.2,800 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.27,518 కోట్లు,ఆర్టీజీఎస్ కోసం రూ.101 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు, స్వచ్ఛాంధ్ర కోసం రూ.820 కోట్లు,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.3,486 కోట్లు, ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు కేటాయింపులు చేశారు.

దీంతో చాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. అప్రమత్తమైన అధికారులు జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. దీంతో ఉదంపూర్ వద్ద రహదారిపై భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ అధికారులు రోడ్డుపై పేరుకుపోయిన మంచును తొలగిస్తున్నారు.హిమాచల్ ప్రదేశ్‌లోనూ విపరీతంగా మంచు పడుతోంది. లెహ్, స్పితి సహా పలు ప్రాంతాల్లో నిరంతరంగా మంచు వర్షం కురుస్తోంది. దీంతో ఇళ్లు, వాహనాలు, రోడ్లు, చెట్లపై దట్టంగా మంచు పేరుకుపోయింది. ఇక ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో తాజాగా వర్షం కురిసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో పెనుప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడి బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కు చెందిన సుమారు 57 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఇండియా-చైనా సరిహద్దు ప్రాంతంలోని ఎత్తైన పర్వత ప్రాంతం వద్ద రోడ్డు నిర్మాణం పనిలో కార్మికులు ఉండగా హిమపాతం విరుచుకుపడింది. సమాచారం తెలియగానే పోలీసులు, బీఆర్ఓ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మనా గ్రామానికి సమీపంలో మంచు చరియలు విరిగిపడి కార్మికులు చిక్కుకున్నప్పుడు సమాచారం అందిందని, వెంటనే ఐడీబీపీ, బీఆర్ఓ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించినట్టు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులందరూ సురక్షితంగా బయపడాలని లార్డ్ బద్రి విశాల్‌ను ప్రార్థిస్తు÷-న్నట్టు చెప్పారు. బీఆర్ఓ వర్క్ సైట్‌ను హిమ చరియలు విరుచుకుపడటంతో ప్రమాదం జరిగినట్టు ఉత్తరాఖండ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ ప్రతినిధి, ఐజీ నీలేష్ ఆనంద్ భర్నే తెలిపారు. నాలుగు అంబులెన్స్‌లను ప్రమాదస్థలికి పంపామని, విపరీతమైన మంచుకారణంగా సహాయక చర్యలకు అంతరాయం కలుగుతున్నట్టు బీఆర్ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీఆర్ మీనా చెప్పారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను కూడా అధిగమించి బాధితులను రక్షించేందుకు ఆర్మీ, ఎస్‌డీఆర్ఎఫ్, స్థానిక అధికారులు ఆపరేషన్ సాగిస్తున్నట్టు తెలిపారు. మరోవైపు,మంచు చరియలు విరిగిపడుతుండటంతో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. మరిన్ని మంచు చరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# దేశరక్షణలో హైదరాబాద్ కీలకం

మొదటిపేజీ తరువాయి...







హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28 : దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు.. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి ఏటా లక్షకుపైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళ్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఎచ్ఎల్, మిదాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గతంలో మీతో చర్చించినట్లుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రీయల్ కారిడార్‌గా ప్రకటించాలని.. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని అన్నారు. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయని.. అందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారం, మద్దతు అవసరమని తెలిపారు. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తాము ప్రయత్నిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

### పిటిషనర్ల వినతి స్వీకరించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం




హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28: నగరంలోని కేబీఆర్ పార్కురహదారి విస్తరణకు సంబంధించి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రహదారి విస్తరణ వల్ల 306 ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్నామని రోడ్డు నెం 92లో ఉన్న కాలనీవాసుల పిటిషన్ వేశారు. 100 నుంచి 120 ఫీట్ల వరకు విస్తరణ చేపడుతున్నారనట్లు పిటిషనర్లు తెలిపారు. విరంచి ఆస్పత్రి చౌరస్తా నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు విస్తరణ చేయాలని నిర్ణయించారని, రహదారి విస్తరణపై సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని కాలనీవాసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు మార్కింగ్ వేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రహదారికి మరోవైపు ప్రభుత్వ భూమియే ఉందన్నారు. అటువైపే పూర్తిగా విస్తరణ చేపడితే నష్టం తగ్గుతుందని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు.. మరోసారి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వాలని పిటిషనర్లను ఆదేశించింది. పిటిషనర్ల వినతిపత్రాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు న్యాయస్థానం ఆదేశిస్తూ.. పిటిషన్లపై విచారణ ముగించింది.

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

మొదటిపేజీ తరువాయి...





దీనిని ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలన్నారు.మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని.. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు.కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారన్నారు. ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని చెప్పారు. ఆర్థిక కష్టాలు ఉన్నా జాగ్రత్తగా ముందుకు వెళు_తున్నామని వ్యాఖ్యానించారు. పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కేడర్‌కు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ భేటీకి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి రావాలనే పట్టుదలతో ఈ రోజు నుంచే కష్టపడి పని చేయాలని కేడర్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. నాయకుల పని తీరుపై తాను ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పిస్తున్నానని చెప్పారు. తాను త్వరలో నేతలు, కార్యకర్తలను పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడుతానని అన్నారు. కేడర్ పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని అలా వదిలేస్తే అందరం మునుగుతామని హెచ్చరించారు. అందుకనే పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులపై దృష్టి పెట్టాలని చెప్పారు. అందరినీ కలుపుకొని వెళ్తేనే ముందుకెళ్లగలుగుతామని అన్నారు. దెబ్బతిన్న రోడ్లను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల గురించి కూడా దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## బిజెపికి ఇక నూకలు చెల్లినట్లే

మొదటిపేజీ తరువాయి...



అలాంటి బిజెపిని ఎంత త్వరగా సాగనంపితే అంతమంచిదని అన్నారు. జమిలి ఎన్నికల గురించి పలవరిస్తున్న మోడీకి ..అలా చేస్తే గుణపాఠం తప్పదన్నారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం గతంలో ఎప్పుడూ ఇంతగా జరగలేదన్నారు. తమ స్వార్థం కోసం బిజెపి ఎంతటి చర్యలకైనా దిగుతోందన్నారు. విపక్షాలు లక్ష్యంగా చేస్తున్న ఈ చర్యలను ప్రజలు గమనించారని అన్నారు. ప్రజలు అంత అమాయకులు కాదుకదా అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళారీలను బాగు చేయడం మినహా ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ప్రజల కోసం చేసిన ఒక్క మంచి పథకం ఏదో చెప్పాలని బీజేపీకి సవాల్ విసిరారు. ఆదానీ, అంబానీలకు దోచిపెడుతున్న తీరు వల్ల దేశ అర్థిక వ్యవస్థ దిగజారిందన్నారు. ఢిల్లీలోని బీజేపీ సర్కారును గద్దె దింపే కార్యక్రమం మొదలైందని మల్లురవి వ్యాఖ్యానించారు. ఇండియా కూటమికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీజేపీ కుట్రలు పన్నుతున్నదని మండిపడ్డారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి మంచి ఫలితాలు సాధించిందని, విపక్షహోదాను పొందిందని అన్నారు. అన్ని పార్టీలు కలసి ముందుకు వస్తున్నాయని, విభేదాల సృష్టించి పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. బిజెపి పునాదులు కదులుతున్నాయని అన్నారు.అభివృద్ధికి సహకారం అందించవలసిందిగా కేంద్రంలోని బీజేపీని రాష్ట్రాలు అభ్యర్థిస్తున్నా పట్టింపు లేదు. జిఎస్టీ భారాలను పట్టించుకోవడం లేదు. అలాగే బిజెపికి రాష్ట్రాలను అభివృద్ధి చేయాలన్న కాంక్ష లేదన్నారు. ఈ నేపథ్యంలో తాము మొదలెట్టిన ప్రత్యామ్నాయ ప్రయత్నం విజయవంతం అవుతుందన్నారు. రాహుల్ నాయకత్వంలో ప్రత్యామ్నాయ వేదిక అయిన ఇండియా కూటమి మున్ముందు మరింత విజయం సాధిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా గొంతు కలుపుతున్న అన్ని రాష్ట్రాలు కూడా ఇప్పుడు ఏకం కాలవాల్సి ఉందని అన్నారు. నరేంద్ర మోదీ వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించడానికి అందరూ అర్హులేనని ఇతరులకు అభ్యంతరాలు లేవని అన్నారు. అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందాలన్నది తమ ఆకాంక్ష అని తెలిపారు.అది కాంగ్రెస్ ద్వారానే సాధ్యమని అన్నారు.

కాదు. పథకాలపై సమీక్షించ కుండా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు పోటీపడి ఉచిత పథకాలు అమలు చేస్తున్నాయి. పెన్షన్లు కూడా భారంగా మారాయి. కిలో రూపాయి బియ్యం పథకం కూడా భారంగా మారింది. వీటిపై సమీక్షించి, ధరలు పెంచాలన్న ఆలోచన చేయడం లేదు. ఇవన్నీ సమీక్షిస్తూ నెలకు కనీసం ఐదారువేల కోట్ల రూపాయలు మిగులుతాయి. తెలంగాణనే తీసుకుంటే వేల కోట్లు వడ్డీలు కట్టాల్సి వస్తోందని సిఎం రేవంత్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు చూస్తే గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు ఎంతగా పెరిగాయో గమనించవచ్చు. అలాగే జగన్ చేసిన అప్పులకు కూటమి ప్రభుత్వం కూడా కోలుకోలేకుండా పోయింది. అప్పులు చెల్లించేం దుకు మరిన్ని అప్పులు చేసే బదులు ఖర్చులు తగ్గించుకోవచ్చు. దుబారాను అరికట్ట వచ్చు. కానీ ప్రభుత్వాలు అలా చేయడం లేదు. ప్రభుత్వ నిర్వహణ అంటే కేవలం అప్పులు చేసి, ప్రజలకు నగదు బదిలీ చేయడం అని జగన్ నిరూపించారు. రాష్ట్రాలన్నీ ఇలా దివాళా దిశగా ఉన్నాయి. ఎక్కడా అభివృద్ధి కన్నా ఓట్లు రాబట్టే పథకాలే సాగుతున్నాయి. ఇందుకు ఏ రాష్ట్రం కూడా మినహాయింపు కాదు. అభివృద్ధి పక్కకు పోయింది. తెలంగాణలో కాళేశ్వరంపై తప్పులు ఒప్పుకోకుండా బిఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. ఏ పథకం తీసుకున్నా అవినీతి కనిపిస్తోంది. నోరుంది కదాని బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విపరీత వ్యాఖ్యలు,ఆరోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ప్రతిపనికీ కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించకపోవడం వల్ల ఇలా దివాళా తీయాల్సి వస్తోంది. అయితే మోడీని ప్రశ్నించే ముందు తమ రాష్ట్రాల్లో తాము ఎంత సచ్చీలంగా పాలన చేస్తున్నామో ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు గమనించాలి. ప్రజలు చేస్తున్నవిమర్శలకు సమాధానం చెప్పాలి. అలాగని కేంద్రం చేస్తున్న ఆర్థిక దుర్వినియోగాన్ని తప్పు పట్టకుండా ఉండలేం. కేంద్రం చేస్తున్న దుర్వినియోగాన్ని, దుర్మార్గాలను ఎండగట్టాల్సిందే. అవినీతి నేతలకు త్వరగా శిక్షలు పడాలి. అప్పుడే దేశంలో జవాబుదారీతనం వస్తుంది. ఎంతమంది అవినీతికి పాల్పడ్డారో వారందరినీ ఒకే గాటన కట్టివుంటే బాగుండేది. రాజకీయ అవినీతిని, కార్పోరేట్ మోసాలను అరికట్టే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ మోడీ మాత్రం విమర్శలను పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని పట్టించుకోవడం లేదు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని ఎంతకాలం ఇలా ముందుకు వెళతారన్నది చూడాలి. సిబిఐ, ఐటి, ఇడి దాడులపై వస్తున్న ఆరోపణలను పట్టించుకోవడం లేదు. ఆయా రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి అధికారాన్ని చేజిక్కించు కుంటున్న తీరు కాంగ్రెస్ పాలనకన్నా దారుణంగా ఉంది. వ్యవస్థలను భ్రష్టు పట్టించిన ఘనత కాంగ్రెస్ దయితే..అంతకుమించిన దారుణాలను ఇప్పుడు మోడీ అనుసరిస్తున్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టే ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదు. ప్రజల సమస్యలను ప్రధానంగా పరిష్కరిస్తూనే...అవినీతి నేతలను బొక్కలో వేయాల్సిందే. రాజ్యాంగ సంస్థలు అందరి విషయంలో సమన్యాయంతో వ్యవహరించాల్సిన బాధ్యత వుంది. భారత ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పటిష్టంగా నిలదొక్కుకోవాలంటే రాజ్యాంగ వ్యవస్థలు పటిష్టంగా పనిచేయాలి. నిష్పాక్షి కంగా నిర్ణయాలు తీసుకోవాలి. అధికారంలో ఉన్న సమయంలో అధికార పార్టీకి కొమ్ముకాసే విధంగా ఉండరాదు. ఇది ఒక్క కేంద్రం విషయంలో మాత్రమే జరగడం లేదు. రాష్ట్రాల్లో నూ ఇలాగే వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. కేంద్రాన్ని విమర్శిస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉంటే అవి రాజకీయ జోక్యంతో రాజ్యాంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుంటు న్నాయి. అందుకే రాజ్యాంగ సంస్కరణలు రావాలని మేధావులు కోరుకుంటున్నారు. ప్రధానంగా వివిధ దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం,ప్రణాళికా సంఘం అంటే నీతి ఆయోగ్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, కంప్ట్రోలర్ అండ్ ఆడిట్జనరల్ వంటి అనేక సంస్థలు జవాబు దారీగా ఉండేలా పటిష్ట రాజ్యాంగం అవసరం. దేశ సమాఖ్య విధానంలో సహకార స్ఫూర్తిని పెంపొందించాల్సిన కేంద్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. భారత రాజ్యాంగ సంస్థల పట్ల విశ్వసనీయత పెరగాలి. అవి తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగా ఉ ండకుండా చూసుకోవాలి. అందుకు దేశవ్యాప్తంగా చర్చచేయాలి. రాజ్యాంగాన్ని అడ్డం పెట్టుకుని స్వారీ చేసే పాలకుల తీరు మారాలి. ఇలాంటి పాలకులు వస్తారని బహుశా రాజ్యాంగ రచన చేసిన వారు ఊహించ ఉండరు. అందువల్ల వ్యవస్థలను బలోపేతం చేస్తూ..రాజకీయజోక్యం లేని పాలనా సంస్థలను రూపొందించుకోవాలి. కేంద్రంలో లేదా రాష్ట్రంలో అధికరాంలో ఉన్న పార్టీలు తమ అవసరాలకు వాటిని దుర్వినియోగం చేసే విధానాలకు చెక్ పెట్టాల్సిన అసవరం ఏర్పడింది. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే పాలకులు స్వారీ చేస్తారని ప్రజలు గుర్తించాలి. ఇలా ప్రజలు నిద్రలో ఉన్నంత కాలం పాలకుల తమ విధానాలనే రుద్దుతారు. తాము చేసిందే కరెక్ట్ అని చెబుతారు. దీనిని అడ్డుకోవడం అన్నది ప్రజలు తమ కర్తవ్యంగా గుర్తించాలి.తాము అప్పగించిన అధికారం దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి. నిరంతరంగా ఇలాంటి అనర్థాలపై ప్రజలు చర్చించాలి. రాజ్యాంగ వ్యవస్థల పనితీరు, పాలకుల పనితీరు, అవినీతి పాలనలపై చర్చించాలి. ఎవరు అవినీతికి పాల్పడినా తోణ శిక్షలు పడేలా చేయాలి. రాజకీయ అవినీతకి లోక్‌పాల్ లాంటి సంస్థలు రావాలి. రాజ్యాంగ పరిరక్షణతో పాలకుల అవినీతి, అక్రమాలపై మేధావులు గొంతెత్తాలి. నిరంతరం ప్రజలను జాగరూకత పర్చాలి. రాష్ట్రాలు ఆర్థిక జవాబుదారీతనంతోముందుకు సాగేలా చూడాలి. ఇష్టం వచ్చినట్లు అప్పులు చేసి, అభివృద్ధి కోసమే అంటే బోనెక్కించాల్సి రావాలి.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28 : పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. రాహుల్ గాంధీని ప్రదాని చేయడమే లక్ష్యంగా అంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.నాలుగైదేళు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉ న్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన



అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. పని చేసిన వారి జాబితాను కొత్త ఇంఛార్జ్ సిద్ధం చేస్తారు.. కొందరికి పదవులు రాలేదు.. మొదటి విడతలో కార్పొరేషన్ ఛైర్మన్లు రెండేళు అవకాశం ఇచ్చాం.. పని తీరు సరిగ్గా లేని వారిని కొనసాగించామని పేర్కొన్నారు. ఇప్పుడు ఏం అనను.. రెన్యువల్ కోసం వస్తారు కదా అప్పుడు చెప్తానని తెలిపారు. పదవి వచ్చింది కదా అని కూర్చున్న వాళ్లకు కొనసాగింపు ఉండదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. ఇక, మార్చి 10వ తేదీ లోపు ఇంఛార్జ్ మంత్రులు జిల్లాకు వెళ్ళండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదాయ కమిటీలు, మార్కెట్ కమిటి డైరెక్టర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి.. వాటికి సంబంధించిన జాబితా సిద్ధం చేయండి.. అందరికీ పదవులు ఇచ్చేద్దాం.. అలాగే, పదవులు వచ్చిన వాళ్ళు.. పదవి వచ్చింది నేను ఎందుకు పని చేయడం అనుకుంటున్నారు.. పదవి రాని వారు, పదవి రాలేదు కదా నేననేందుకు పని చేయడం అని అనుకుంటున్నారు.. మంచిని మైక్ లో చెప్పండి.. ఇక, పార్టీ నాయకులకు నా విజ్ఞప్తి.. ఏదైనా సమస్య అంటే చెవిలో చెప్పండి అన్నారు. గుజరాత్ మోడల్ సక్సెస్ మోడల్ కాదు.. ఆయన ప్రమోట్ చేసుకున్నారు.. టాక్స్ కలెక్షన్ లో తెలంగాణ నే టాప్.. ఆరో ప్లేస్ లో గుజరాత్ ఉ ంది.. విదేశీ పెట్టుబడులు తెచ్చింది తెలంగాణ.. వరి ధాన్యం పండించిన మొదటి రాష్ట్రం తెలంగాణ.. కాళేశ్వరం లేకుండానే కోటి 56 లక్షల టన్నులు పండించామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. అలాగే, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు కసి తగ్గొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మేము కష్ట పడుతున్నాం.. మీరంతా కష్ట పడాలన్నారు. అనుకూల వాతావరణం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడండి అని చెప్పుకొచ్చారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అందరు అక్కడికి వెళ్లారు.. రెస్క్యూ ఆపరేషన్ ను మంత్రులు దగ్గరుండి మరి పరిశీలించారు అని చెప్పారు. ఇక, కాస్మటిక్ చార్జీలు కేసీఆర్ పెంచలేదు.. మనం పెంచాము అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ

మొదటిపేజీ తరువాయి...



ఆయా ప్రాజెక్టుల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో పాటు మిమ్మల్ని (కిషన్ రెడ్డి) కలిసిన విషయాన్ని గుర్తు చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ఫేజ్ - 1 69 కి.మీ. నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మెట్రో రాకతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సీఎంగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని తెలిపారు. మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా అయిదు కారిడార్లను ప్రతిపాదించామన్నారు. నాగోల్- రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 3.2.), ఎంజీబీఎస్- చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్ చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీనగర్- హయత్ నగర్ (7.1 కి.మీ.). ఈ ఐదు కారిడార్ల నిర్మాణానికి రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలు ఆమోదించాలని నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి (2024, జనవరి 4వ తేదీ) వినతిపత్రం అందజేశామని చెప్పారు. 2024, అక్టోబరు ఏడో తేదీన ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్కు ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు. 2024, నవంబరు నాలుగో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు మెట్రో ఫేజ్- 11 డిటైయిల్డ్ రిపోర్ట్ సమర్పించామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 2024, డిసెంబరు 12వ తేదీన ఢిల్లీలో తాను మీతో (కిషన్ రెడ్డి) సమావేశమై హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాల లేఖను అందజేశానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు 2025, ఫిబ్రవరి 26వ తేదీన ఇదే అంశంపై లేఖ అందజేశానన్నారు. మెట్రో ఫేజ్-కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టాలని అన్ని లేఖల్లో స్పష్టంగా వివరించినట్లు ఆయన తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను 2024, జులై 22న కలిసి వివరాలతో కూడిన లేఖను అందజేశామన్నారు. మీతో (కిషన్ రెడ్డి) సమావేశమైన రోజు మూసీ పునరుజ్జీవన ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు సమగ్ర వివరాలతో లేఖను అందజేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ అధికారుల బృందం మిమ్మల్ని కలిసి మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారన్నారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మూసీ పునరుజ్జీవంపై లేఖను అందజేశానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# 2న ఉపరాష్ట్రపతి పర్యటన

మొదటిపేజీ తరువాయి...



అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు.ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉ పరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు.ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు. ఈ సమావేశంలో హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్, హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

# జిల్లాలో పెన్షన్లకు రూ. 98.20 కోట్లు విడుదల

- పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చేయండి
- క్షేత్రస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28: జిల్లాలో మార్చి 1వ తేదీన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,29,913 పెన్షన్లకు రూ. 98.20 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ పీడీ, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా దిశానిర్దేశర చేశారు. శనివారం ఉదయం 7 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించి, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. రెండో తేదీ ఆదివారం కావున పెన్షన్ల పంపిణీ ప్రక్రియను మూడో తేదీ నాటికి 100 శాతం పూర్తిచేయాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్‌టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని.. ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, పాఠశాల లేదా కళాశాలలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, సిగ్నల్ సమస్య, నరేగా పనిప్రాంతం.. తదితర కారణాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా యాప్‌లో చేసిన ఏర్పాట్లపై సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉ ండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సమావేశం ఏర్పాటు చేసి పెన్షన్ల పంపిణీకి సంబంధించిన వివరాలను తెలియజేయాలని, అదేవిధంగా పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

అతడు నిందితుడిపై దొంగతనం, దోపిడీ, చైన్‌స్నాచింగ్ మొదలైన పలు కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. 2019లో ఓ నేరం కేసులో జైలు శిక్ష అనుభవించి.. ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా అతడు తరచూ స్వర్‌గేటు బస్టాండ్ వద్ద తిరుగుతూ.. అక్కడికి వచ్చిన ప్రయాణికులకు తనను తాను పోలీస్‌గా పరిచయం చేసుకునేవాడని అన్నారు. యువతిపై అత్యాచారానికి ముందు కూడా నిందితుడు ఇన్‌షర్ట్ వేసుకొని.. చాలా నీట్‌గా రెడీ అయ్యాడని, ఆమెకు కూడా తనను పోలీసుగా పరిచయం చేసుకొని, అక్క అని సంభోదిస్తూ నమ్మించాడని పేర్కొన్నారు. పుణెలోని స్వర్‌గేట్ ప్రాతంలోని బస్‌స్టాప్ వద్ద మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో స్వగ్రామానికి వెళ్లేందుకు బస్‌స్టేషన్‌కు చేరుకున్న యువతిని తన గ్రామానికి చెందిన బస్సు మరోచోట ఉందని నిందితుడు రామ్‌దాస్ నమ్మించాడు. అనంతరం కొద్ది దూరంలో ఉన్న బస్సులోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు చెలరేగాయి. పోలీసులు 75 గంటల పాటు శ్రమించి పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకొన్నారు.

# ఆర్థిక క్రమశిక్షణ పాటించండి

## – బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ రావు



రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ రావు పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు లీడ్ బ్యాంక్ ఆద్వర్యంలో ఆర్థిక వారోత్సవాల్లో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లోని మహిళా ఉద్యోగులకు తెలివిగా నడుచుకోండి.. ఆర్థిక క్రమశిక్షణ పాటించండి అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ రావు మాట్లాడారు. ప్రతి నెలా వచ్చే వేతనాలను సరైన విధంగా ఖర్చు చేయాలని సూచించారు. వేతనం నుంచి డబ్బులు పొదుపు, వివిధ ప్రభుత్వ సెక్యూరిటీ ల్లో డిపాజిట్ చేయాలని సూచించారు. దీంతో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావు అని పేర్కొన్నారు. అనవసర ఖర్చులు పెట్టకూడదని తెలిపారు. బ్యాంకుల నుంచి తీసుకునే రుణాల ఈఎం ఐలు క్రమం తప్పకుండా చెల్లించాలని సూచించారు. అలాగే సోషల్, ఇతర మీడియాల్లో వచ్చే ఆర్థిక ప్రకటనలు నమ్మి పెట్టుబడి పెట్టవద్దని తెలిపారు. ఫోన్ ద్వారా ఎవరికీ మీ బ్యాంక్ వివరాలు చెప్పకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ కౌన్సిలర్ వెంకటరమణ, గ్రీన్ నీడిల్ సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ ఫణి కుమార్, హెచ్‌ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోసానికి 14 రోజుల రిమాండ్

## రాజంపేట సబ్‌జైలుకు తరలింపు





రైల్వేకోడూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28: వైకాపా నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. గురువారం రాత్రి 9.30 గంటల నుంచి శుక్రవారం ఉదయం 5 గంటల వరకు ఇరుపక్షాల మధ్య సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. పోసాని తరఫున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీఎన్ఎస్ చట్టం ప్రకారం పోసానికి 41ఏ నోటీసులు ఇచ్చి బెయిల్ ఇవ్వాలని పొన్నవోలు కోర్టును కోరారు. అందుకు నిరాకరించిన మెజిస్ట్రేట్ 14 రోజుల వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మార్చి 12 వరకు పోసాని రిమాండ్‌లో ఉండనున్నారు. పోసానిని రాజంపేట సబ్ జైలుకు తరలించారు. కులాలు, సినీ అభిమానులు, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారంటూ కేసు నమోదైంది. ఓబులవారిపల్లి మండలం కొర్లకుంటకు చెందిన జనసేన నాయకుడు జోగినేని మణి ఫిబ్రవరి 24న పోసానిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోసానిపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో 26న పోసానిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయనను ఓబులవారిప్లలె పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మీరు చూపించిన రికార్డుల్లోని బూతు మాటలన్నీ నావే. నేను తప్పు చేశాను. అలా మాట్లాడి ఉండకూడదు. ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నా. ఇంతకంటే నేను చేసేది, చెప్పేది ఏమీ లేదని పోసాని కృష్ణమురళి అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఎదుట అంగీకరించారు. విచారణలో తొలుత ఏ ప్రశ్న అడిగినా.. 'తెలియదు.. గుర్తులేదు' అంటూ సమాధానాలిచ్చారు. వైకాపా హయాంలో, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోసాని చేసిన అనుచిత వ్యాఖ్యలు, బూతులున్న వీడియోలన్నీ చూపించిన పోలీసులు ఇవి చట్టవిరుద్ధం కాదా? అంటూ ప్రశ్నించగా... ప్రతిదానికీ 'లవ్ యూ రాజా' అంటూ వింతగా జవాబులిచ్చారు. దర్యాప్తు అధికారులు లోతుగా ప్రశ్నించగా.. ఆ మాటలన్నీ తనవేనని, తాను నేరం చేశానని అంగీకరించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌ను ఎందుకు తిట్టాల్సి వచ్చింది? వారి కుటుంబసభ్యుల్ని సైతం ఎవరైనా అనుచితంగా మాట్లాడాలని ప్రోత్సహించారా అని అడగ్గా మౌనం దాల్చారు. ఒక్కోసారి 'అవును రాజా... చెప్పుడు మాటలు విన్నా' అని చెప్పారు. తన వ్యాఖ్యల వ్యవహారం ఇంతవరకు వస్తుందని తెలియక తప్పు చేశానంటూ పోలీసులతో చెప్పారు. పోలీసులు విచారణను వీడియో, ఆడియో రికార్డింగ్ చేశారు. ఈ విచారణ నివేదికను కోర్టులో మెజిస్ట్రేట్‌కు సమర్పించారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో నేటి సోమవారం వరకు త్రయాహ్నిక దీక్షగా జీవద్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దేవాలయం నూతన రంగుల పాటు, విద్యుత్ అలంకరణలతో విరజిల్లుతుంది. వేద పండితులు దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయం కలశస్థాపన, గణపతి పూజ, స్వస్తివాచనం, గోపూజ పంచగవ్యప్రాసన, దీపారాధన, రక్షాబంధనం, దీక్ష కంకణ, వస్త్రధారణ వాస్తు, నవగ్రహ, క్షేత్రపాలక పూజలతో పాటు అగ్ని ప్రతిష్ట, వాస్తు హోమం, నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు మంటప ఆవాహన దేవతల పూజలు మూలమంత్ర జప హోమం తో పాటు జీవద్వజముకు జలాధివాసం నిర్వహించనున్నారు. మార్చి 2 ఆదివారం ఉదయం ప్రాతంకాలిక పూజలతో పాటు సాయంత్రం 6 గంటలకు జీవద్వజముకు ధాన్యాదివాసం, ఫల, పుష్ప, శయ్యాది వాస కార్యక్రమములు నిర్వహించనున్నారు. సోమవారం రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య అనంత శ్రీ విభూషిత శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి కరకమలములచే జీవద్వజ యంత్ర ప్రతిష్టా మహోత్సవం నిర్వహించనున్నారు. ప్రతిష్ట సందర్భంగా జీవద్వజ యంత్ర స్థాపన, బింబస్థాపన, కళాన్యాసం, కళహోమం దృష్టి దేను దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహదాశీర్వచనములు, తీర్థ ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. జీవద్వజ పునర్ ప్రతిష్ట సందర్భంగా భక్తులు తమ ఇంటి ఆడపడుచులను ఆహ్వానించి నూతన వస్త్రములతో పండుగ వాతావరణంలో ఈ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనాలని దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలన్నారు.

# బీసీలకు 46శాతం రిజర్వేషన్లు కల్పించాలి



నాగర్‌కర్నూల్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28 : బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో వేర్వేరుగా 46 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. అయితే ఈ మూడింటికి సంబంధించి వేర్వేరు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు కవిత. నాగర్‌కర్నూల్ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరు బిల్లులను పెట్టాలి. ఒకటే బిల్లు పెడితే మొదటికే మోసం వస్తుందని తొలి నుంచి నేను వాదిస్తున్నాను. ప్రభుత్వం దిగొచ్చి మూడు బిల్లులను పెట్టాలి. మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో నిలవదు అని కవిత పేర్కొన్నారు. కాంగ్రెస్ చేపట్టిన కుల సర్వే తప్పుల తడఖగా ఉంది. 2014లో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలింది. ఇప్పుడు కాంగ్రెస్ చేసిన సర్వేలో 46 శాతం బీసీలు ఉన్నట్లు తేలింది. ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలి. కుల సర్వేపై ప్రభుత్వం విస్తృత ప్రచారం ఎందుకు కల్పించలేదు..? తప్పుడు లెక్కలతో బీసీల జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిస్తుందని ధ్వజమెత్తారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరం. చట్టసభల్లో బీసీలు ఎంత మంది ఉన్నారో చూస్తే పరిస్థితి అర్థమవుతోంది. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో ఇండియా అమెరికాను దాటిపోయేది. రాజ్యాంగ రక్షణ కలగాలంటే బీసీల కులాల జనాభాను లెక్కబెట్టడం అవసరం. దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులగణన జరగాలి అని కవిత డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

నాగర్‌కర్నూల్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28 : నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు వీరంగం సృష్టించారు. మండలంలోని సాతాపూర్‌లో ఫ్లెక్సీలు కడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికిపాల్పడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత శుక్రవారం కొల్లాపూర్‌లో పర్యటించనున్న ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి మండలంలోని సాతాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు అనుచరులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. దీంతో బీఆర్ఎస్ నాయకుడు, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుజ్జల పరమేశ్‌పై దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన అతడిని దవాఖానాకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం శుక్రవారం రాత్రి డిశ్చార్జ్ అయ్యారు. పరమేశ్‌ను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. తమ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. దాడి సమయంలో పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ చోద్యం చూస్తూ ఉండిపోయారని ఆరోపించారు.

# 6న తెలంగాణ కేబినేట్ భేటీ

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28 : రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించనుంది. అలాగే బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ అంశాలపై కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అలాగే రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతోంది. మార్చి 3వ తేదీతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుంది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలిసింది.

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: పెండింగ్ ఎల్ఆర్ఎస్ అప్లికేషన్స్ ను మార్చి 31వ తేదీ లాగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మార్చి 31వ తేదీలోగా ఎల్ఆర్ఎస్ చేసుకున్న వారికి వారు చెల్లించే ఫీజులు 25శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి జిల్లాలో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31 పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రతిరోజు ప్రోగ్రామ్స్ కనిపించేలా పర్యవేక్షించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, ఆర్డిఓలు, డిటిసిపిఓ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు, డిపిఓ, డిటిసిపిఓ, మున్సిపల్ కమిషనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాలు ఉపయోగించుకొనేల చర్యలు తీసుకోవాలని సూచించారు.

# గాంధీభవన్‌కు చేరుకున్న కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్

## మంత్రులతో ప్రత్యేక సమావేశం.. ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆరా



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28 : డప్పుచప్పుళ్లు లేవు.. దండలు, సన్మానాలు లేవు, స్పెషల్ ఫ్లయిట్ లేదు.. కాన్వాయ్, సెక్యూరిటీ లేదు.. సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలా హైదరాబాద్‌లో ల్యాండ్ అయ్యారు. ఆమె పేరే మీనాక్షి నటరాజన్. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్. వచ్చీ రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించారు. టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం కోసం హైదరాబాద్‌కు మీనాక్షి నటరాజన్ వచ్చారు. దిల్‌కుశ్ గెస్ట్‌హౌస్‌లో మీనాక్షి నటరాజన్‌ను కలుసుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం రేవంత్ వెంట పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఉన్నారు. అయితే ఈ భేటీకి అద్దంకి దయాకర్‌ను తన వెంట తీసుకెళ్లారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాగా, తమ పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవని మీనాక్షి నటరాజన్ చెప్పారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయనీ, అందరి అభిప్రాయాలకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. అటు మీనాక్షి రాకపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. ప్రభుత్వాన్ని, పార్టీని మీనాక్షి నటరాజన్ సమన్వయం చేస్తారని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. పార్టీలో ఇప్పటి వరకూ జరిగిన వాటి గురించి మర్చిపోండి. ఇకపై మీనాక్షి ఆధ్వర్యంలో కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. మీనాక్షి నటరాజన్ బాగా పనిచేస్తారనే నమ్మకం ఉందని జగ్గారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.



**FORM IV**

Statement about ownership and other particulars about newspaper **YAADHARTHAVAADHI TELUGU DAILY** to be published in the first issue every year after the last day of February.

| | |
|---|---|
| 1. Place of publication | : SIDDIPET |
| 2. Periodicity of its publication | : DAILY |
| 3. Printer's Name | : BINGI SATHAIAH |
| Nationality | : INDIAN |
| Address | : H.No 11-52, Indira Nagar, Prashanth Nagar, Siddipet, Telangana - 502103 . |
| 4. Publisher's Name | : BINGI SATHAIAH |
| Nationality | : INDIAN |
| Address | : H.No 11-52, Indira Nagar, Prashanth Nagar, Siddipet, Telangana - 502103 |
| 5. Editor's Name | : BINGI SATHAIAH |
| Nationality | : INDIAN |
| Address | : H.No 11-52, Indhira Nagar, Prashanth Nagar, Siddipet, Telangana - 502103 |
| 6. Names and addre and partners or shareholders h ng More than one per cent of t tal capital of individuals wh n the newspaper | :H.No 11-52, Indira Nagar, Siddipet, Telangana 502103 |

I. **BINGI SATHAIAH,** by declare that the particulars given above are true to the best of my knowledge a elief.

Date:01-03-2025

Signature of Publisher

Sd- **BINGI SATHAIAH**



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో ఈరోజు జిల్లా లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ తమ ఆదాయ వ్యయాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎదుటి వారిని చూసి ఆడంబరాలకు పోయి తమ ఆర్థిక స్థోమతకు, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తున్నారని



తద్వారా వాటి కోసం అప్పులు చేస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమవుతున్నారని కొన్ని కొన్ని సందర్భాల్లో ఆర్థిక సమస్యలు ఆత్మహత్యలకు కూడా 5దారి తీస్తున్నాయని ఆమె చెప్పారు. కాబట్టి ప్రతి వ్యక్తి తమ కుటుంబ బడ్జెట్ రూపకల్పన చేసుకోవాలన్నారు. తద్వారా తాము చేసే ఖర్చులు తగ్గించి పొదుపు చేయడానికి దోహద పడుతుందని ఆమె సూచించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సంపాదన ముఖ్యమే కానీ ఎంత సంపాదిస్తున్నమన్నది ముఖ్యం కాదని ఎలా ఖర్చు చేస్తున్నామన్నదే ప్రధానం అని.. దాని పైనే మన వ్యక్తిగత ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు పొదుపు చేయడానికి బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రభుత్వ రంగ సంస్థలను మాత్రమే ఎంచుకోవాలని అప్పుడే మీ పొదుపు డబ్బులకు సరైన భద్రత, భరోసా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్యమ్మ, బిసి సంక్షేమ అధికారిణి సునీత, జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు. దూళిమిట్ట మండల పరిధిలోని కమలాయ పల్లి వద్ద ఓటి నిర్మాణం చేసే ప్రయత్నం లో ఉన్నట్టు తెలియడం తో నంగునూర్ మండలం లోని 10 గ్రామాల రైతు లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సందర్భంగా సిద్దిపేట జిల్లా ఇరిగేషన్ ఎస్ ఈ గారికి 10గ్రామాల రైతు లు ఓటి నిర్మాణం విరమించుకోవాలని వినతి పత్రాన్ని ఇచ్చారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కమలాయ

కోరారు.. లేని పక్షం లో తీవ్ర ఆందోళన చేపడతామని చెప్పారు.. ఈ కార్యక్రమం లోమండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్,. మాజీ ప్రజాప్రతినిధులు జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, పురేందర్, కిష్టా రెడ్డి, నాగేందర్, అజ్జు, శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాల రైతు లు పాల్గొన్నారు.

# వాసవి సీనియర్ సిటిజన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నవితరణ



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: తన మాతృమూర్తి అనంతలక్ష్మి జ్ఞాపకార్థం ముకుందాపురం లోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో వాసవి సీనియర్ సిటిజన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు చింత వెంకన్న అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు వృద్ధాశ్రమంలో అనాధలు భోజనం చేసేటప్పుడు చెట్ల ఆకులు పడకుండ 5 వైల విలువగల షాడో గ్రీన్ కార్పెట్ వృద్ధాశ్రమానికి అందించారు. గుడుగుంట్ల గురువమ్మ దాతృత్వంలో అందరికీ అరటి పండ్లు అనాధలకు పంచారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుండా అశోక్, ఐపిసి గుడుగుంట్ల విద్యాసాగర్, క్యాబినెట్ సెక్రెటరీ బికుమల్ల కృష్ణ, రీజియన్ చైర్మన్ గుమ్మడి వెల్లి శ్యాంసుందర్, జోన్ చైర్మన్ గుమ్మడవెల్లి శ్రీకాంత్, గౌరవ సలహాదారులు కందిబండ సూరయ్య, అక్కెనపల్లి సత్యనారాయణ, గుడుగుంట్ల లక్ష్మి, టాస్కా అధ్యక్షులు ఆరే రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సర్వసాధారణం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, యదార్థవాది ప్రతినిధి,, ఫిబ్రవరి 28: జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏవీఎస్ గా విధులు నిర్వహించిన కిషోర్ బాబు శుక్రవారం పదవి విరమణ పొందారు. జిల్లా కలెక్టర్ కిషోర్ బాబుని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజమని గత 29 సంవత్సరాలుగా క్రమశిక్షణ, అంకితభావంతో సేవ చేసిన కిషోర్ బాబు గొప్ప వ్యక్తి అని కొనియాడారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందడంతో పాటు, ఉత్తమ సేవలు అందించారని తెలిపారు. సాధారణ ఉద్యోగ జీవితం నుండి మొదలై తన ప్రయాణం లో ఏవీఎస్ గా పదవి విరమణ పొందడం తన క్రమశిక్షణకు, పట్టుదలకు నిదర్శనం అని తెలిపారు. రానున్న రోజుల్లో అష్టైశ్వర్యాలు ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు.డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ కిషోర్ బాబు అంటేనే క్రమశిక్షణ అని, ఎవరిని నొప్పించకుండా తన పనులు తాను చేసుకుంటూ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని గుర్తు చేశారు. 29 సంవత్సరాలు ఉద్యోగ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉన్నత స్థాయిలో పదవి విరమణ పొందడం తమ శాఖకి చాలా గొప్ప విషయం అన్నారు. జీవితంలో కిషోర్ బాబు మరింతగా ఉన్నతంగా స్థిరపడాలని కోరారు. కార్యక్రమంలో కిషోర్ బాబు కుటుంబ సభ్యులు, మిత్రులు శర్మ, ఏపీఆర్ఓ బాబురావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి నెల టెన్షన్..

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: మార్చి నెల ఇంకో నాలుగు రోజుల్లో వచ్చేస్తుంది. మార్చి నెల వస్తుందంటే ఆంధ్రప్రదేశ్ లో కొందరు మంత్రులు భయపడిపోతున్నారు. ఎందుకంటే మార్చి నెల గంగడం పొంచి ఉందని ప్రచారం జరుగుతుండటమే అందుకు కారణం. మార్చి నెలలో బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని చెబుతున్నారు. బడ్జెట్ సమావేశాల తర్వాత జనసేన నేత నాగబాబును మంత్రివర్గంలోకి చేర్చుకోనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా వస్తుంటంతో కొత్త వారికి అవకాశమిస్తారని జోరుగా టీడీపీలో ప్రచారం జరుగుతుంది. కూటమి ప్రభుత్వంలోని జనసేన, బీజేపీలకు చెందిన మంత్రులకు పెద్దగా భయం లేదు కానీ టీడీపీకి చెందిన మంత్రులే భయపడిపోతున్నారు.అయితే మంత్రి వర్గం ఏర్పడి కేవలం తొమ్మిది నెలలవుతున్నప్పటికీ ఇప్పటికీ అనేక మంది మంత్రులు పనితీరులో వెనకబడి ఉండటమే కారణం. సామజికవర్గంతో పాటు వివిధ అంశాలను ప్రాతిపదికగా చేసుకుని కొత్తగా ఎన్నికయిన వారు అంటే మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయిన వారికి కూడా చంద్రబాబు తన మంత్రివర్గంలో చోటు కల్పించారు. యువకులయితే మరింత బాగా పనిచేస్తారని, తమకు కేటాయించిన శాఖలపై పట్టుసాధించడమే కాకుండా, తమకు అప్పగించిన జిల్లాలకు సంబంధించి కూటమి నేతల మధ్య సయోధ్య కుదురుస్తారని ఆయన గట్టిగా నమ్మారు. మరొక వైపు తనతో పాటు యువకులైతేనే పాలనలో పరుగులు పెడతారని నమ్మారు. కానీ ఊహించని దానికి విరుద్ధంగా జరుగుతుంది.ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ మంత్రులకు ర్యాంకులు కేటాయించారు. కనీసం ఫైళ్ల క్లియరెన్స్ లోనూ కొందరు మంత్రులు వెనకబడి ఉన్నారు. మరికొందరు మంత్రులు కేవలం బుగ్గకారులోనే తిరుగుతూ విపక్షం చేసే విమర్శలకు కూడా స్పందించడం లేదు. తన పేషీలపై కూడా పట్టులేకుండా కొందరు మంత్రుల వ్యవహరిస్తుండటాన్ని చంద్రబాబు గమనించారు. ఆయన ఎప్పటికప్పుడు మంత్రుల పనితీరుపై నివేదికలను తెప్పించుకుంటున్నారు. ఈ ప్రకారం చూస్తూ నాగబాబుతో పాటు నలుగురైదుగురు మంత్రులపై వేటు పడే అవకాశముందని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. వారి స్థానంలో సమర్థులైన వారిని నియమిస్తూ మరింతగా పాలన గాడిన పడుతుందని చంద్రబాబు విశ్వసిస్తున్నారు. కొందరు మంత్రులు ఇప్పుడిప్పుడే ఆకస్మిక తనిఖీలు, విపక్ష నేతపై విమర్శలు వంటివి చేస్తున్నారు. జగన్ ను తిడితే తమ పదవి పదిలంగా ఉంటుందని భావించి కొందరు అలా మాట్లాడుతున్నారు. కానీ చంద్రబాబుకు అన్నీ తెలుసు. ఏ మంత్రి పనితీరు ఎలా ఉందో? ఇప్పటి వరకూ జిల్లాల్లో వారు చేసిన పనులతో పాటు శాఖల్లో తీసుకున్న నిర్ణయాలను కూడా ప్రత్యేకించి నివేదిక తెప్పించుకున్న చంద్రబాబు అందుకు తగినట్లు చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పుడే వేటు వేయకపోతే ఇక భవిష్యత్ లో పార్టీతో పాటు ప్రభుత్వం కూడా ప్రజల్లో కూడా చులకన అయ్యే ప్రమాదం ఉందని భావించినచంద్రబాబు ఈ మేరకు కఠిన నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.

# ఈశా ఫౌండేషన్‌కు సుప్రీంలో ఊరట

## - కాలుష్య నియంత్రణ బోర్డు ఆదేశాలు పాటిస్తుందని వెల్లడి



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28 :ఈశా ఫౌండేషన్‌కు సుప్రీంలో ఊరట దక్కింది. కోయంబత్తూరు వెల్లియన్‌గిరి కొండలో నిర్మించిన ఈశా ఫౌండేషన యోగా, ధ్యాన కేంద్రంపై నిర్బంధ చర్య ఏదీ ఉండరాదని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సూర్య కాంత్; ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. కాలుష్య నియంత్రణ బోర్డు జారీ చేసిన పర్యావరణ నిబంధనలు, ఆదేశాలు అన్నిటినీ యోగ, ధ్యాన కేంద్రం పాటిస్తుందని బెంచ్ తెలియజేసింది.వెల్లియన్‌గిరి కొండ దిగువన సరైన పర్యావరణ అనుమతి లేకుండా భవనాల నిర్మాణంపై జగ్గీ వాసుదేవ్ సారథ్యంలోని ఈశా ఫౌండేషన్‌కు తమిళనాడు కాలుష్య నివారణ బోర్డు (టిఎన్‌పిసిబి) జారీ చేసింది. ఈ నోటీసులను రద్దు చేసిన మద్రాసు హైకోర్టు ఉత్తర్వులపై జోక్యానికి సుప్రీం కోర్టు శుక్రవారం నిరాకరించింది. యోగ, ధ్యాన కేంద్రాన్ని విస్తరించే పక్షంలో సముచిత ప్రాధికార సంస్థ ముందస్తు అనుమతి తీసుకోనున్నట్లు బెంచ్ తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వు అక్రమ నిర్మాణం క్రమబద్ధీకరణకు ఆనవాయితీని సృష్టించబోదని, కేసు విలక్షణ వాస్తవాలు, పరిస్థితుల దృష్ట్యా ఈ ఉత్తర్వు జారీ చేయడమైందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. కోయంబత్తూరులో ఈశా ఫౌండేషన్ ఏర్పాటు చేసినవి విద్య కేటగరీ కిందకు వస్తాయని పేర్కొంటూ హైకోర్టు 2022 డిసెంబర్ 14న టిఎన్‌పిసిబి నోటీసును కొట్టివేసింది. 2021 నవంబర్ 19న బోర్డు జారీ చేసిన నోటీసును హైకోర్టు కొట్టివేసి, ఈశా ఫౌండేషన్ పిటిషన్‌ను అనుమతించింది. ముందస్తు పర్యావరణ అనుమతి లేకుండా వెల్లియన్‌గిరి కొండ దిగువన భవనాల నిర్మాణంపై బోర్డు సంజాయిషీ నోటీస్ జారీ చేసింది.

# వస్త్ర ఉత్పత్తిలో లక్ష్యాన్ని చేరుకోవాలి

## హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్





రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28 : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా వస్త్రం ఉత్పత్తి చేయాలని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ సూచించారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల యజమానులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల వివరాలను వెల్లడించారు. ఇప్పటిదాకా ఎంత ఉత్పత్తి చేశారో ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, సమగ్ర శిక్ష అభియాన్, మహిళా శక్తి చీరల ఆర్డర్లపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా శాఖలకు ఆయా శాఖల నుంచి సిరిసిల్ల వాసన పరిశ్రమకు అందించిన ఆర్డర్లలో 50 శాతం మార్చి 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గతంలో తాము ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని, సెస్ విద్యుత్తు బ్యాక్ బిల్లింగ్ సమస్య పరిష్కరించాలని, యంత్రాల కొనుగోలు తదితర అంశాలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ జిల్లాలోని యజమానులు, ఆసాములు, కార్మికుల్లో అర్హులైన వారందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన బకాయిలను త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆరు నెలల పాటు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అనుగుణంగా సిరిసిల్లలోని పరిశ్రమ బాధ్యులు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి చేయాలని, మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ నుంచి ఆర్డర్లు పొందేలా సిద్ధం కావాలని సూచించారు. మార్కెట్ అనుగుణంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమకు సంబంధించి వివిధ సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల సమీక్షించారని గుర్తు చేశారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆయా శాఖల ఆర్డర్లు తీసుకుని పూర్తి చేసి అందజేయాలని ఆదేశించారు. దీంతో ఇంకా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఆలస్యం అయితే పరిశ్రమపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ నుంచి ముడి సరుకు పంపిణీలో ఇబ్బందులు త్వరలోనే అన్ని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిఎం టీ.జీ.ఎస్.కో రఘునందన్, ఎ.డి టీ.జీ.ఎస్.కో సందీప్ జోషి గౌతమ్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ సాగర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ఏర్పాట్ల పై రివ్యూ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి,,, ఫిబ్రవరి 28: ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్లు డి వేణు, జె.అరుణ శ్రీలతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. షాపులను 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మసీదు సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, డి సి ఎస్ ఓ రాజేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, ఏసీపి కృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ సభ్యులు మాచర్ల భాస్కర్, గర్నె ఏకాంబరం, నాయనీ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

కోటాలో ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మర్యాద సైదులు యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 30 నుంచి 40 వేల ఓట్లు కలిగిన అతి పెద్ద సామాజిక వర్గం యాదవులు కార్యదర్శి తూము వెంకన్న యాదవ్, గొడ్డేటి సైదులు యాదవ్, కోడి లింగయ్య యాదవ్, రమేష్ యాదవ్, కంచు గట్ల జానయ్య, నాగరాజు, బిక్షపతి యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కాసం రాము యాదవ్, మల్లేష్, వెంకటేష్, సైదులు, వేల్పుల లింగయ్య యాదవ్, కంచుగట్ల యాదగిరి యాదవ్, మర్యాద రాజు యాదవ్, కుర్ర సైదులు యాదవ్, నర్సయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవి విరమణ పొందిన ఎస్సై శ్రీనివాస్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి చేత మన్నాళాలు అందుకొని కుటుంబ సభ్యుల మధ్య పదవీ విరమణ చేసిన ఎస్సై శ్రీనివాస్ పలువురు అభినందించారు. శాలువా, పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న నర్సాపూర్ ఎస్సై యస్.శ్రీనివాస్ ను కుటుంబ సమేతంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీనివాస్ దంపతులకు జిల్లా ఎస్పీ పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, మెదక్ జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడానికి ఒకప్పటి సంఘవిద్రవశక్తులతో పోరాటంలో కీలకపాత్ర పోషించి ప్రస్తుత సమాజం శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించినందుకు ఎంతగానో అభినందనలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1982 వ సంవత్సరంలో శ్రీనివాస్ గారు పోలీసు కానిస్టేబుల్ గా మెదక్ జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 43 సంవత్సరాల 6 నెలల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి పదవి విరమణ పొందడం జరుగుతుంది. సర్వీసులో భాగంగానే 2001 లో హెడ్ కానిస్టేబుల్ గా, 2011 లో ఏఎస్ఐగా, 2015లో ఎస్సైగా అంచలంచలుగా పదోన్నతి పొంది ప్రస్తుతం నర్సాపూర్ లో విధులను నిర్వర్తించి శుక్రవారం పదవి విరమణ పొందడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది. ముఖ్యంగా తన సర్వీసులు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఎస్సై యస్.శ్రీనివాస్ చివరగా జిల్లా ఎస్పీ సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యస్. మహేందర్, యస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, వాళ్య నాయక్ కుటుంబ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు (30) కేంద్రాలు, (6238) మంది విద్యార్థులు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ నిర్వహించడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. తెలిపారు.శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో లిసంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లిఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 163 %దీయూ% సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# క్యూ ఆర్ కోడ్ తో రేషన్



కాకినాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. వచ్చే నెల నుంచి కొత్త కార్డుల జారీకి రంగం సిద్ధమవుతోంది. వీటిని క్యూ. వాస్తవానికి ఏపీలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతూ వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ఈ కొత్త రేషన్ కార్డుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. గత తొమ్మిది నెలలుగా అదిగో ఇదిగో అంటూ ప్రకటనలు చేస్తూ వస్తున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మార్చి నుంచి కొత్త కార్డుల జారీకి రంగం సిద్ధమవుతోంది. అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులుజారీ చేస్తామని చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏటా రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టారు. అయితే అది తొలి నాలుగేళ్లకు మాత్రమే పరిమితం అయింది. గత ఏడాదిన్నరగా కొత్త కార్డుల జారీ అనేది లేకుండా పోయింది. వాస్తవానికి సంక్రాంతి నాటికి కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం సన్నాహాలు చేసింది. కార్డులను క్యూఆర్ కోడ్ తో ఉండేలా.. ప్రత్యేక రంగుతో రూపొందించింది. కానీ అదిగో ఇదిగో అంటూ కాలయాపన తప్ప జారీ ప్రక్రియ మాత్రం ప్రారంభం కాలేదు. దీనిపై విమర్శలు వస్తున్న క్రమంలో ప్రభుత్వం మార్చి నుంచి ఎట్టి పరిస్థితుల్లో రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.తాజాగా రేషన్ కార్డుల జారీ పై మాట్లాడారు మంత్రి నాదెండ్ల మనోహర్. మార్చి నుంచి క్యూఆర్ కోడ్ తో కూడిన కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని చెప్పారు. మార్పులకు, చేర్పులకు కూడా అవకాశం కల్పిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో ఈ ప్రక్రియ అందుబాటులో ఉంటుందని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన నేపథ్యంలో వచ్చేనెల నుంచి ఏపీలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పట్టాలెక్కే అవకాశం ఉంది. ఈ కార్డులకు మాత్రమే కేంద్రం ఉచితంగా బియ్యం, తక్కువ ధరకు కందిపప్పు, పంచదారతో పాటు ఇతర సరుకులు అందిస్తోంది. మిగిలిన కార్డులను రాష్ట్ర ప్రభుత్వం రాసన్ సరుకులు అందిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. కోడ్ ముగిసిన వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం కనిపిస్తోంది.

# కృత్రిమ మెదస్సుతో ఉత్తమ భవిత

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: విద్యార్థుల్లో కృత్రిమ మేధా ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు శుక్రవారం నర్సాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు . పాఠశాలలో కృత్రిమ మేధా కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో అభ్యసనా సామర్థ్యాలు పెంపుకై పిల్లలు చదవడం రాయడం సంబంధించి కృత్రిమ మేధా (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కార్యక్రమం పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి ఈ ల్యాబ్ లో కుత్రిమ మేధా సాఫ్ట్వేర్ను పొందుపరిచి విద్యార్థిని, విద్యార్థులు చదవడం రాయడం ఇటువంటి సామర్థ్యాలు పెంపొందించుటకై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

కృత్రిమ మేధతో విద్యార్థులు ఎలా ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోగలిగే లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ను కూడా నిర్మించవచ్చని చెప్పారు. కృత్రిమ మేధా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు చేసే విధానం దీనికి కావలసిన వసతులు సమీకరించుకుని జిల్లాలోని 06 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన తూప్రాన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మనోరాబాద్ మండలం కాళ్ల కళ్ళు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నర్సాపూర్ నెంబర్ -02 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నిజాంపేట్ మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల, మాసాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసిన ఆరు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకుని మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# టైలర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**జిల్లా టైలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దూలం నగేష్**



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: టైలర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి టైలర్స్ అందరికీ ఉపాధి కల్పించాలని పెన్షన్లు అందజేయాలని జిల్లా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దూలం నగేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం సూర్యాపేట వల్లభాపురం స్టేజ్ దగ్గర గండూరి గార్డెన్స్ లో జరిగిన టైలర్స్ డే సమావేశానికి కొత్త బస్టాండ్ దగ్గర నుండి ర్యాలీగా ఏర్పడి టైలర్స్ అందరూ 300 మంది సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దూలం నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి కంటి చూపు తగ్గిన వారికి పెన్షన్లు, నిరుపేద టైలర్లకు ఇండ్లు కావాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద టైలర్స్ అందరికీ ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ పేద టైలర్స్ కి ఆర్థిక సహాయం చేశారు. టైలర్స్ సభ్యులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండపల్లి పాండురంగాచారి, గట్ల సిద్ధప్ప, తెంబరేణి వీరేశ్, ప్రధాన కార్యదర్శి కర్నే ఉపేందర్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పున్నం రమేష్ మేరెడ్డి, సత్యనారాయణ, మహిళా టైలర్స్ అధ్యక్షురాలు భువనగిరి చంద్రకళ, మేడిగ శ్రీనివాస్, చెకిలం రవి, ప్రసాద్, కత్తుల రవి, తెంబరేణి కృష్ణ , అంతటి రమేష్ గౌడ్, బిల్ల కేశవులు, నూతి అంజయ్య, కీర్తి వెంకటేశ్వర్లు జెల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను నిర్బంధించిన రైతులు

బోధన్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: రైతుల ఫిర్యాదుతో గ్రామానికి పరిశీలనకు వచ్చిన అధికారులను రైతులు నిర్బంధించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నిజాంసాగర్ డి 28 కెనాల్లో నీళ్లు రావడం లేదని ఫిర్యాదు చేయడంతో ఇరిగేషన్ అధికారులు కెనాల్ను పరిశీలించడానికి శుక్రవారం గ్రామానికి వచ్చారు. దీంతో ఆగ్రహించిన రైతులు నిజాంసాగర్ కెనాల్ నీటిని విడుదల చేసి వారం రోజులు కావస్తున్న కింది ఆయకట్టుకు నీళ్లు రాకపోవడంతో రైతులు ఇరిగేషన్ అధికారులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించి తాళం వేశారు. నిజాంసాగర్ కెనాల్ నీరు చివరి ఆయకట్టు వరకు అందకపోవడంతో పంటలు ఎండుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం



వేములవాడ, యదార్థవాది, ఫిబ్రవరి 28: ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరలు జరుపుకున్నారు, అనంతరం ఒకరికి ఒకరు స్వీట్స్ తినిపించుకున్నారు, ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ సింగర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని టైలర్స్ అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే టైలర్స్ వారికీ ఈ మధ్యకాలంలో రెడీమేడ్ దుస్తుల వలన చాలామంది వృత్తిని కొనసాగించలేకపోతున్నారని అలాగే పలు షాపింగ్ మాల్స్ యజమాన్యం కూడా కొందరితోని కుమ్మక్కై టైలరింగ్ వారికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అలాగే వేములవాడలో టైలర్స్ కుట్టుకునే వారు చాలా బీదవారుగా ఉన్నారని వారికి రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్స్ ఇప్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వాసం భూమేష్, క్యాషర్ ఖాజా నహిముద్దీన్ (పాషా ) ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, ఉపాధ్యక్షురాలు గుడుసెల ఆశ, సంయుక్త కార్యదర్శి అన్నే సంగీత, సహాయ కార్యదర్శి నాగుల సురేష్, ప్రచార కార్యదర్శి శ్రీపతి సతీష్, కార్యవర్గ సభ్యులు గణేష్, మోహన్, భాగ్యశ్రీ, మధుమిత, లహరి, వేముల వజ్రమ్మ తోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదాత సుఖీభవ



వేములవాడ, యదార్థవాది, ఫిబ్రవరి 28:దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 251వ రోజు సందర్భంగా ఆరే అజయ్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని వారి అన్నయ్య అందించిన సహాయంతో మరియు శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్)వారి సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ పవన్ దంపతులు, కొండ కనుకయ్య కళావతి దంపతులు, మల్కపురం ప్రశాంత్ మమత దంపతులు, గంగపురం భరద్వాజ్(సూరజ్ టైలర్), కూరగాయల శాన్సాయ్ మౌర్య, గార్ల సహకారాలతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో వేములవాడ పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న అన్నార్తులకు యాచకులకు భక్తులకు భోజనం ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలకు గానూ మీ వంతు సహయ సహకారాలు అందించాలనుకునే వారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో తోట లహరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు,



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: ప్రధాని నరేంద్ర మోడీ తన తాజా 'మన్ కీ బాత్' కార్యక్రమంలో గిరిజనులపై ప్రశంసల వర్షం కురిపించారు. అనేక గిరిజన తెగలు మన చరిత్ర, సంస్కృతిలో అంతర్భాగమయ్యాయని, పలువురు గిరిజనులు దేవతలుగా కీర్తించబడ్డారని కొనియాడారు. అటవీ సంపద పరిరక్షణలో వారంతా భాగస్వాములవుతున్నారని చెప్పారు. ప్రకృతితో ఎలా సహజీవనం చేయాలో వారు ఈ ప్రపంచానికి నేర్పారని తెలిపారు. ఈ నెల 23న ప్రధాని తన 119వ మన్ కీ బాత్‌లో గిరిజనం గురించి చెప్పిన మాటలు అక్షర సత్యాలు. అయితే ప్రకృతితో గిరిజనులకు ఉన్న అనుబంధాన్ని తన ప్రభుత్వం ఎలా తెంచేస్తోందో మాత్రం ఆయన చెప్పలేదు. తమ ఆవాసాలుగా భావించే నదులు, అడవులు, కొండలు, గుట్టలు, పచ్చిక బయళ్ల నుంచి గిరిజనులను ఎలా తరిమేస్తున్నదీ చెప్పలేదు. నిరాశ్రయులవుతున్న లక్షలాది ఎస్టీలు: 2013లో రూపొందించిన ఓ అంచనా ప్రకారం-వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాలు, జాతీయ పార్కుల ఏర్పాటు పేరుతో ఆరు లక్షల మంది గిరిజనులను కేంద్రం నిరాశ్రయులను చేసింది. దేశంలో ఉన్న పులుల సంరక్షణ ప్రాంతాల (టైగర్ రిజర్వ్) నుంచి 64,801 కుటుంబాలను కలిగిన 591 గ్రామాలను ఖాళీ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలని పులుల సంరక్షణ జాతీయ సంస్థ గత సంవత్సరం జూన్ 19న సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సంస్థ కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆజమాయిషీలో నడుస్తోంది. టైగర్ రిజర్వ్‌లలో నివసిస్తున్న వేలాది మంది గిరిజనులు ఆ సంస్థ ఆదేశాలను నిరసిస్తూ ఆందోళన కొనసాగిస్తున్నారు. దేశంలోని యాభై టైగర్ రిజర్వ్‌ల నుంచి ఐదున్నర లక్షల మంది ఎస్టీలు, ఇతరులను బలవంతంగా ఖాళీ చేయించేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇలా షెడ్యూల్డ్ తెగల వారిని టైగర్ రిజర్వ్‌ల నుంచి బలవంతంగా ఖాళీ చేయించడం వన్యప్రాణుల సంరక్షణ చట్టం సహా అనేక చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ ఒప్పందాలకు కూడా ఇది విరుద్ధమే అవుతుందని వారు గుర్తు చేశారు. అయినా కేంద్రం తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. కేవలం 2021 తర్వాతే టైగర్ రిజర్వ్‌ల నుంచి ఖాళీ చేయించాల్సిన 2.9 లక్షల మందిని గుర్తించింది. చట్టానికి తూట్లు: 2006 నాటి అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఎఫ్ఆర్ఏ) కింద గిరిజన తెగలన్నింటికీ హక్కులు ఉన్నాయి. తాము స్వచ్ఛందంగా అంగీకరించి ఖాళీ చేస్తే తప్ప ఫారెస్ట్ రిజర్వ్‌లో నివసించే హక్కును వారికి ఆ చట్టం కల్పించింది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వాలు వారికి టైటిల్ డీడ్స్ కల్పించాల్సి ఉంటుంది. అయితే చాలా మంది గిరిజనులకు నేటికీ అవి అందలేదు. ఎఫ్ఆర్ఏ కేవలం ... సంస్థలు, బడా వ్యాపారులు తమ వనరులు, భూములను వాణిజ్య అవసరాల కోసం సేకరించడాన్ని అనేక గిరిజన తెగలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమ అంగీకారం లేకుండానే మైనింగ్ కార్యకలాపాలు జరుపుతున్నారని, పర్సా బొగ్గు గని వద్ద విచక్షణారహితంగా చెట్లను నరికేశారని ఛత్తీస్‌గఢ్‌లోని హస్‌డియో అరండ్ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనం ఆరోపిస్తోంది. గ్రామసభ అనుమతి పొందినట్లు ఫోర్జరీ పత్రాలు సృష్టించి మైనింగ్ చేపట్టారని విచారణలో తేలింది. 2024లో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అటవీ సంరక్షణ చట్టాన్ని సవరించింది. 'అడవి' అనే పదానికి సరికొత్త నిర్వచనాన్ని ఇచ్చింది. ఎలాంటి అనుమతులు అవసరం లేకుండా అటవీ భూము లను అభివృద్ధి పనుల కోసం సేకరించవచ్చునని స్పష్టం చేసింది. అయితే సుప్రీంకోర్టు అడ్డుపడడంతో గిరిజనులకు కొంత ఊరట లభించింది. అటవీ భూముల్లో సర్వేలు చేపట్టేందుకు, డ్రిల్లింగ్ నిర్వహి ంచేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఉదారంగా వ్యవహరిం చాలంటూ గత సంవత్సరం నవంబరులో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు పర్యావరణ శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇదేమి సహజీవనం?: గుజరాత్‌లోని గిర్ అడవుల్లో గిరిజనులు పులుల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు ప్రకృతితో సహజీవనం చేస్తున్నారని చెప్పడానికి ఇది ఓ ఉదాహరణ అని ప్రధాని తన మన్ కీ బాత్‌లో చెప్పారు. కానీ అక్కడ జరిగిందేమిటి? గుజరాత్‌లో 2010లో 411 పులులు ఉండగా 2020 నాటికి వాటి సంఖ్య 676కి పెరిగింది. అయితే అదే సమయంలో గిరిజనుల జీవనాధారమైన పశు సంపదపై పులుల దాడి ఎక్కువైంది. గిరిజనులపై కూడా పులులు దాడి చేసిన ఉదంతాలు ఉన్నాయి. సహజీవనం మాట దేవుడెరుగు వారు పులులు అంటేనే భయపడే పరిస్థితి తలెత్తింది. వాటి కారణంగా తమ ఆర్థిక పరిస్థితి దెబ్బ తింటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



చొప్పదండి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న ఇప్పటివరకు మైనార్టీ శాఖకు మంత్రి పదవి ఇవ్వకపోవడం బాధాకరం అని కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు ఓ ప్రకటనలో శుక్రవారం విమర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు మైనార్టీ డిక్లరేషన్ లో ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేని పరిస్థితి నెలకొందని, షాదీ ముబారక్ చెక్కులు సకాలంలో అందక పేద ముస్లిం కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయని పేర్కొన్నారు. రంజాన్ మాసం త్వరలో ప్రారంభం కాబోతున్నా ఇప్పటి వరకు నిధులు కేటాయించలేదని, ఎలాంటి సమీక్ష సమావేశం నిర్వహించ లేదు. ఎన్నికల వేళ ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసారు. ముస్లింలు పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ముస్లిం సోదరుల కుటుంబాలకు ఎలాంటి గిఫ్ట్‌లు ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని, అన్ని మతాల పండుగలు ఘనంగా జరుపుకునేలా నిధులు కేటాయించారని గుర్తు చేశారు.

## రీసర్వే గడువును పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: ప్రభుత్వం నవంబర్ 6 నుంచి డిసెంబర్ 25 వరకు నిర్వహించిన ఇంటింట సమగ్ర కుటుంబ కులగణన సర్వే నివేదికలో డోర్ లాక్ వలన, ఇతరత్ర పనుల వలన ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడంతో పాటు కొంత మంది వివరాలు తెలుపుటకు నిరాకరించడం వలన (3.1శాతం) సుమారు 16 లక్షల జనాభా వివరాలు సర్వేలో నమోదు కాలేదని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. సర్వేలో నమోదు కానీ కుటుంబాల వివరాలను సేకరించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16 నుండి 28 వ తేది వరకు రీసర్వే చేయుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రీసర్వేను ప్రారంభించడం జరిగిందని నరేందర్ అన్నారు. వివరాలను సేకరించుటకు ప్రభుత్వం విధించిన గడువు ఈ రోజుతో సరిపోనందున, మరొక 15 రోజులు గడువును పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు. బీసీ కుటుంబాలు రీ సర్వేలో నమోదు చేసుకొనుటకు గాను బీసీ సాధికారిత సంఘం నేతలు కృషి చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## నేటినుంచి టిజి ఎప్‌సెట్ ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ




హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి28: రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టిజి ఎప్‌సెట్(ఇఎపిసెట్) ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ పక్రియ శనివారం నుంచి ప్రారంభం కానుంది. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కావాల్సిన ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ పక్రియ వాయిదా పడింది. ఒక పేపర్‌కు హాజరయ్యే విద్యార్థులు రూ.900 ఫీజు ఉండగా, ఎస్‌సి ఎస్‌టి వికలాంగులకు రూ.500, రెండు పేపర్లకు హాజరయ్యే విద్యార్థులు రూ.వెయ్యి, ఎస్‌సి ఎస్‌టి వికలాంగులకు రూ.1800 చెల్లించాలి. ఏప్రిల్ ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు, మే 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. పిజి ఎప్‌సెట్(ఇఎపిసెట్) దరఖాస్తులు ఈసారి దరఖాస్తులు తగ్గే అవకాశాలు ఉన్నాయి. వృత్తి విద్యా కోర్సులలో రాష్ట్రంలో 15 శాతం సీట్లకు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు పోటీ పడే అవకాశాన్ని ప్రభుత్వం తొలగించిన నేపథ్యంలో కేవలం తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోనున్నారు. గత కొన్నేళ్లుగా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటున్నారు. ఏటా మూడు లక్షలకుపైగా దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈసారి 2 నుంచి 3 లక్షల లోపే దరఖాస్తులు ఉండే అవకాశం ఉంది. గత ఏడాది ఎప్‌సెట్ పరీక్షకు 3,54,803 మందికి దరఖాస్తు చేసుకోగా, ఇంజినీరింగ్ విభాగానికి 2,54,543 మంది, అగ్రికల్చర్, ఫార్మా విభాగానికి 1,00,260 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈసారి ఎప్‌సెట్ దరఖాస్తుల సంఖ్య గణనీయంగా తగ్గనున్నట్లు తెలుస్తోంది.

# తలనొప్పిగా మారుతున్న రాజా సింగ్



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కాంట్రవర్సీ స్టేట్‌మెంట్లతో రాష్ట్ర బీజేపీ ప్రతిష్టని మరింత మసకబారుస్తున్నారని ఆ పార్టీ వర్గాలు లబోదిబో మంటున్నాయి. రాజాసింగ్‌ను పార్టీ నుంచి తప్పించాలని చూస్తున్నారన్న అనుమానం వచ్చే లోపే ఆయన మరో బాంబ్ పేల్చేస్తున్నారు. పార్టీ కార్యకలా పాలకు రాజసింగ్ తనకి తానుగా దూరంగా ఉంటున్నారని అనుకునే లోపే ఆ బీజేపీ కార్యక్రమాలపై, రాష్ట్ర నాయకత్వ తీరుపై ఆయన దుమ్మెత్తి పోస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటూ బతికేస్తా అంటూనే ఆ పార్టీ నేతలపై విరుచుకుపడుతున్నారు. చిల్లర రాజకీయాలకు దూరంగా వెళ్లి నా హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుకుంటానని చెప్తూనే.. ఆ పార్టీ ఆ పార్టీ నాయకత్వం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే ఉలిక్కి పడతారన్నట్టు రాజా సింగ్ చేస్తున్న విమర్శ లకు సమాధానాలు చెప్పలేని పరిస్థితుల్లో రాష్ట్ర నాయకత్వం తేలు కుట్టిన దొంగలా మిగిలిపోతుంది. ప్రతిసారి రాజాసింగ్ సంధిస్తున్న ప్రశ్నలకు, చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పలేని రాష్ట్ర నేతలు రాజా సింగ్‌ను శత్రువులా చూస్తున్నారన్న టాక్ వినిపిస్తుంది. రాజాసింగ్ దూకుడుని అడ్డుకోలేకపోతున్న రాష్ట్ర నాయకత్వం ఆయనకు పార్టీ పరంగా పూర్తిస్థాయిలో చెక్ పెట్టేయాలనే యోచనలో ఉందంట. ఆ క్రమంలో రాజాసింగ్ పార్టీలో ఉన్నా లేకున్న ఒకటే అన్న భావనలో రాష్ట్ర నాయకత్వం ఉందనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ సంస్థాగతంగా జరుగుతున్న పార్టీ వ్యవహారాలపై కూడా సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తున్నారని.. అందుకే ఆయనకున్న సోషల్ మీడియా ఎకౌంట్లు కూడా నిషేధించారంటున్నారు. తాజాగా రాజాసింగ్ సోషల్ మీడియా ఖాతాపై మెటా నిషేధం విధించింది. ద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రదర్శనలకు సంబంధించి ఆయన పోస్టు చేసిన వీడియోలను తొలగించింది. రాజాసింగ్ 2024వ సంవత్సరంలో ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లో విద్వేష పూరిత ప్రసంగాలు చేశారని ఇండియా హేట్ ల్యాబ్ నివేదిక వెల్లడించిందిరాజాసింగ్ పాల్గొన్న రాజకీయ ర్యాలీలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, మతపరమైన ఊరేగింపులు, నిరసన ప్రదర్శనలు, జాతీయ వాద ర్యాలీల వీడియోలను అధ్యయనం చేసి అవి ద్వేషపూరితమైనవని నిర్ధారించింది. దీంతో బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్‌కు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలను ఐటీ దిగ్గజ సంస్థ మెటా తొలగించింది. ప్రమాదకరమైన వ్యక్తులు, సంస్థల ఖాతాలను మెటా స్తంభింప చేసి, వారి పోస్టులను తొలగిస్తుంటుంది. ఫేస్‌బుక్ లో రాజాసింగ్ కు చెందిన 495 ద్వేషపూరిత ప్రసంగ వీడియోలు, యూట్యూబ్‌లో 211 వీడియోలను మెటా తొలగించింది. అయితే తనను, తన హిందుత్వవాదాన్ని ధైర్యంగా ఎదుర్కోలేకే పార్టీలో కొన్ని పెద్ద తలకాయలు తన సోషల్ మీడియా అకౌంట్లు రద్దు చేయించాయని రాజాసింగ్ ఆరోపిస్తున్నారు. ఆ క్రమంలో రాజా సింగ్ వర్సెస్ పార్టీ నాయకత్వం మధ్య పంచాయితీ మరింత పీక్ స్టేజ్ కి చేరిందనే చర్చ జోరుగా సాగుతోంది. అంతేకాదు పార్టీలో రాజాసింగ్ ను పక్కన పెట్టాలని చూస్తున్న ఆ పెద్ద తలకాయలు ఎవరనేది ఇంట్రస్టింగ్ గా మారింది. అయితే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ చేస్తున్న తిరుగుబాటుకు ప్రజల్లోనూ మద్దతు పెరుగుతోంది. అంతేకాదు ఇటు పార్టీ వర్గాల్లోనూ మద్దతు పెరుగుతుండటంతో పార్టీలో ఇంకొందరు కూడా తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారా? అన్న చర్చ మొదలైందిరాజాసింగ్ పంచాయితీ పార్టీలో సంస్థాగతంగా రచ్చ రేపుతుంటే, మరోపక్క పార్టీ సంస్థగత ఎన్నికలు, రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి, ఎమ్మెల్సీ ఎన్నికలు బీజేపీలో మరింత హీట్ పెంచుతున్నాయి. ఒకవైపు పార్టీలో రాజాసింగ్ పంచాయితీని చక్కబెట్టలా..? సంస్థగత ఎన్నికలపై ఫోకస్ పెట్టాలా..? అధ్యక్ష రేసులో కొత్త పాత నేతల మధ్య నడుస్తున్న వార్‌ను చల్లార్చలా..? లేక జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై దృష్టి పెట్టాలా అనేదానిపై అధిష్టానం తర్జన భర్జన పడుతోందంట. అలా బీజేపీలో ఎవరి గోల వారిది అన్నట్లు తయారైతే.. బీజేపీలోకి వలస వచ్చి పదవుల్లో ఉన్న నేతలు తమ వాయిస్ గట్టిగా వినిపిస్తున్నారు. కొత్త నేతలు పదవులకు పనికిరారా, ప్రచారానికి మాత్రమే పనికొస్తారా..? ఎన్నికల్లో సర్వ శక్తులు ఒడ్డి గెలిచాక ఇలాంటి అవమానాలకు గురి చేయడం సరికాదని, అయా నేతల వర్గాలు బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఒకవైపు గెలిచామనే సంతృప్తి కన్నా పదవులకు అర్హులు కాదని నేతలు చేస్తున్న వాఖ్యలపై కొత్త నేతల అనుచరులు అసహనంతో కనిపిస్తున్నారు. ఎవరి అభిప్రాయాలు వారు చెప్పుకోవడం తప్పు కాదని.. అయితే సంస్థాగత వ్యవహారాలకు సంబంధించి బహిరంగంగా మాట్లాడమేంటని బీజేపీలో పుట్టి పెరిగిన నేతలపై ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు ఫైర్ అవుతున్నారు. తాజాగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, ఆయా జిల్లాల ఇన్చార్జి లు, కొత్తగా ఎన్నికైన అధ్యక్షులతో సమావేశమైన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సల్ ఒక్కొక్కరికి గట్టిగానే ట్రీట్మెంట్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. సంస్థాగత ఎన్నికలు, పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నేతల మధ్య పెరుగుతున్న విభేదాలపై అసహనం వ్యక్తం చేశారంట. ఎవరికి ఎవరూ బాస్‌లు కాదు.. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో పార్టీ లైన్ క్రాస్ చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని గట్టిగానే వార్నింగ్ ఇచ్చారంట. ఇదంతా చూస్తూ రాష్ట్ర కమల దళంలో జరుగుతున్న అంతర్గత, బహిరంగ కుమ్ములాటలకు అధిష్టానం ఇస్తున్న ట్రీట్మెంట్ లు ఏ మాత్రం సరిపోవడం లేదని కేడర్ పెదవి విరుస్తోంది. మరి ఎలాగైన రచ్చ గెలవాలని చూస్తున్న బీజేపీ ఇంటిని ఎప్పటికి చక్కపెట్టుకుంటుందో చూడాలి.

# 10వ తరగతి పరిక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలి

జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28: 10వ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 10 వతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనపై శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మండల విద్యా శాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ఈ నెల 21వ తేదీ నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు జరగనున్న పదవతరగతి పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నమని తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు, 1724 మంది బాలికలు మొత్తం 3449 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి విజయం సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని




సూచించారు. విద్యార్థులకు నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలు అంటే భయం లేకుండా నిస్సంకోచంగా వ్రాసే విధంగా సన్నద్ధం చేయాలని తెలిపారు. గత సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే తక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గత సంవత్సరం 92.96 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం అధిగమించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి రామానుజం చిత్ర పటానికి పూల మాలలు వేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డిపిఆర్ఓ శ్రీనివాస్, పరీక్షల విభాగం ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి చంద్ర శేఖర్ ఎంఈవోలు, ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాస్‌తో రెండు గంటలు సినిమా కష్టం..?



ప్రభాస్‌తో సింగిల్ సినిమా చేయలేకపోతున్నారా మన దర్శకులు..? రెబల్ స్టార్‌తో రెండున్నర గంటల సినిమా చేయడం అంత కష్టమా..? ప్రభాస్ డేట్స్ ఇస్తే చాలు.. కనీసం రెండు పార్ట్స్ ఉన్న సినిమానైనా చేయాలంటూ ముందుగానే బ్లైండ్‌గా ఫిక్స్ అయిపోతున్నారా..? అసలేం జరుగుతుంది..? మరి ఇప్పుడే సినిమా 2 పార్ట్స్‌గా రాబోతుంది..? ప్రభాస్‌తో పెద్ద స్పాన్ ఉన్న సినిమాలే కాదు.. పెద్ద కథలు కూడా రాసుకుంటున్నారు మన దర్శకులు. కనీసం 5 గంటల సినిమా ప్లాన్ చేసుకుంటున్నారు. బడ్జెట్ వర్కవుట్ అవుతుంది కదా అని.. ప్రతీ సినిమాను 2 భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే బాహుబలి 2 పార్ట్స్‌గా వచ్చింది.. కల్కి 2, సలార్ 2 సెట్స్‌పైకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రభాస్ సినిమాలకు తక్కువలో తక్కువ 300 నుంచి 500 కోట్ల వరకు బడ్జెట్ పెడుతున్నారు నిర్మాతలు. అంత వర్కవుట్ అవ్వాలంటే 2 పార్ట్స్ ఉండాల్సిందే అంటున్నారు దర్శకులు. ప్రస్తుతం రాజా సాబ్, హను రాఘవపూడి ఫౌజీ సినిమాలను ఒకేసారి పూర్తి చేస్తున్నారు ప్రభాస్. ఇందులో రాజా సాబ్ 2 పార్ట్స్ సినిమాగా ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. వరసగా సీరియస్ సినిమాలు చేస్తున్న ప్రభాస్.. మారుతితో తక్కువ బడ్జెట్‌లో సరదా సినిమా చేయాలని రాజా సాబ్ షురూ చేసారు. కానీ రానురాను ఇది కూడా భారీ బడ్జెట్ అయిపోయింది. దీనికోసం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 300 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు. దీనికి సైతం మారుతి సీక్వెల్ ప్లాన్ చేస్తున్నారంటూ టాక్ వినిపిస్తుందిప్పుడు. ఆల్రెడీ కల్కి, సలార్ సీక్వెల్స్ ఎప్పుడొస్తాయో క్లారిటీ లేదు.. ముందైతే స్పిరిట్ పూర్తి చేయాలని చూస్తున్నారు ప్రభాస్. అంతలోనే రాజా సాబ్ సీక్వెల్ కూడా అంటే కాస్త కష్టమే. అయినా ప్రతీ సినిమాను 2 పార్ట్స్‌గా చేయడమనే ఆలోచన మంచిది కాదనే వాదన కూడా వినిపిస్తుందిప్పుడు. మరి దీనిపై ప్రభాస్ దర్శక నిర్మాతలు ఏం ఆలోచిస్తారో చూడాలి.

# తల్లికాబోతున్న కియారా అడ్వాణీ



హీరోయిన్ కియారా అడ్వాణీ, నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు పరోక్షంగా వెల్లడించారు. బేబీ సాక్స్‌ను చేతుల్లో పట్టుకున్న ఫొటోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. "మా జీవితానికి సంబంధించిన అద్భుతమైన బహుమతి త్వరలో రానుంది" అని ఇన్‌స్టాగ్రామ్ వేదిక పోస్ట్ చేశారు. దీనికి బేబీ ఎమోజీని జత చేశారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ స్టార్ కపుల్‌కు అభినందనలు తెలుపుతున్నారు. రకుల్, కరీనా కపూర్, నేహా ధూపియా, ఏక్తా కపూర్ కియారా దంపతులకి శుభాకాంక్షలు తెలిపారు. 'షేర్షా' సినిమా కోసం తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే స్నేహం ఏర్పడింది. కొంతకాలానికే అది ప్రేమగా మారడంతో కుటుంబ సభ్యుల సమక్షంలో 2023 ఫిబ్రవరి 7న పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. కియారా అడ్వాణీ నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# వాణిజ్య ప్రకటనలను తెచ్చిన కష్టాలు

## కాజల్, తమన్నాలను విచారించనున్న పోలీసులు





కాసులకు ఆశపడి స్టార్స్ చేసే కొన్ని ప్రకటనలు వారికి ఊహించని కష్టాలను కొని తెచ్చిపెడతాయి. ఇప్పటికే పలువురు హీరోలు, హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులు కూడా ఇలాంటి సమస్యలలో చిక్కుకున్నారు. తాము ప్రచారం చేసే ప్రొడక్ట్‌తో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో ముందు ఊహించుకోకుండా వీరు ఆయా ప్రకటనల్లో పాల్గొనడమే ఇందుకు కారణం. నిజానికి బ్రాండ్ అంబాసిడర్ గా అంగీకార పత్రాన్ని సమర్పించేప్పుడే ఆ ప్రొడక్ట్ లేదా ప్రాజెక్ట్ వల్ల వినియోగదారులు నష్టపోతే తమకు సంబంధం లేదనే క్లాజ్ ను చేర్చికానీ కొందరు సైన్ చేయడం లేదు. కానీ అంతలోతుగా వివరాలను అధ్యయనం చేయకుండా చాలామంది హీరోయిన్లు రెమ్యూనరేషన్ కు ప్రాధాన్యం ఇచ్చి... వాణిజ్య ప్రకటనలు చేసేసి ఆపైన ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా ఆ జాబితాలోకి కాజల్ అగర్వాల్, తమన్నా భాటియా పేర్లు కూడా చేరాయి. పుదుచ్చేరికి చెందిన ఓ సంస్థ క్రిప్టో కరెన్సీ లో పెట్టుబడులు పెడితే అధిక లాభం పొందవచ్చంటూ కొందరిని తన బుట్టలో వేసుకుంది. దాదాపు పదిమంది ఈ సంస్థలో 2.40 కోట్లను మదుపు చేశారు. అయితే ఆ తర్వాత తాము మోసపోయామంటూ ఘొల్లుమంటున్నారు. ఈ విషయమై లాస్ పేట్టైకు చెందిన అశోకన్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సంబంధిత వ్యక్తులను పోలీసులు విచారించడం మొదలు పెట్టారు. ఈ సంస్థ 2022లో కోయంబత్తూరులో కార్యాలయం ప్రారంభించినప్పుడు అతిథిగా తమన్నా హాజరైంది. అలానే ఆ తర్వాత మహాబలిపురంలోని ఓ స్టార్ హోటల్ లో జరిగిన ప్రోగ్రామ్ కు కాజల్ వెళ్ళింది. ఇంతేకాకుండా ముంబైలోని ఒక ఓడలో భారీ పార్టీని సదరు సంస్థ నిర్వహించి, అక్కడ కూడా వేలాది మంది నుండి బోలెడంత డబ్బును సేకరించింది. ఇప్పటికే ఈ సంస్థకు చెందిన నితీశ్ జెయిన్, అరవింద్ కుమార్ అనే వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ కార్యక్రమాలలో పాల్గొన్న కాజల్, తమన్నాలనూ కూడా విచారించాలని పోలీసులు భావిస్తున్నారట. తమ సమయాన్ని లక్షల రూపాయల్లోకి మార్చేసుకుని, సొమ్ము చేసుకుంటున్న కథానాయికులు... ఇప్పుడు పోలీసుల విచారణ కోసం సమయం కేటాయించాల్సిన రావడం చిత్రమే.

## టాలీవుడ్‌లో బాలీవుడ్ దర్శకుడు ఎంట్రీ

అడివిశేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం డెకాయిట్. ఈ సినిమాకు షానీల్ డియో కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. లవ్ రివేంజ్ డ్రామగా రాబోతున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా ఒక అప్‌డేట్ పంచుకున్నారు. ఈ సినిమాతో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా అనురాగ్ కశ్యప్ ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. అనురాగ్ ఇందులో స్వామిమాల ధరించిన పోలీస్ పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. తెలుగుతో పాటు హిందీలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో అడివిశేష్ , మృణాల్ ఠాకూర్ మొదట ప్రేమికులుగా ఆ తర్వాత బద్ద శత్రువులుగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.

# బన్నీతో దిల్‌రాజ్ సినిమా





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో విడదీయరాని బంధం ఉంది. తొలి చిత్రం 'గంగోత్రి' తర్వాత అల్లు అర్జున్ తో 'ఆర్య' మూవీని నిర్మించి మంచి విజయాన్ని కట్టబెట్టాడు దిల్ రాజు. ఆ తర్వాత దిల్ రాజు బ్యానర్ లో 'పరుగు, ఎవడు, డి.జె. దువ్వాడ జగన్నాథమ్' చిత్రాలను బన్నీ చేశాడు. అప్పట్లోనే అల్లు అర్జున్ హీరోగా 'ఐకాన్ : కనబడుట లేదు' అనే సినిమా నిర్మించబోతున్నట్టు దిల్ రాజు ప్రకటించాడు. దానిని శ్రీరామ్ వేణు డైరెక్ట్ చేస్తారనీ అన్నారు. కానీ ఎందుకో అది మాత్రం పట్టాలెక్కలేదు. ఇటీవల విడుదలైన 'పుష్ప–2'తో బన్నీ ఇమేజ్ అమాంతంగా పెరిగిపోయింది. ఈ సినిమా వరల్డ్ వైడ్ రూ. 1871 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. అల్లు అర్జున్ తదుపరి చిత్రాలపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే... తాజాగా అల్లు అర్జున్... దిల్ రాజు బ్యానర్ లో సినిమా చేయడానికి పచ్చజెండా ఊపాడని తెలుస్తోంది. ఇది 'ఐకాన్' మూవీనేనా... లేక పోతే వేరే కథను తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. అసలు ఇప్పుడున్న కమిట్ మెంట్స్ మధ్యలో దిల్ రాజుకు బన్నీ డేట్స్ ఇవ్వడమే పెద్ద విషయం అనీ అంటున్నారు. ఈ యేడాది దిల్ రాజు నిర్మించిన రెండు సినిమాలు 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం' విడుదల కాగా, మొదటి సినిమా నిర్మాతగా దిల్ రాజుకు చుక్కలు చూపించింది. రెండో సినిమా ఘన విజయం సా ధించి, దిల్ రాజు ప్రొడక్షన్ హౌస్ కు కొత్త ఊపిరిలూదింది. ఇలాంటి పరిస్థితుల్లో అల్లు అర్జున్... దిల్ రాజుకు డేట్స్ ఇవ్వడమంటే గ్రేట్ అని సినిమా వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఇదిలా ఉంటే... 'పుష్ప–2' రేంజ్ మామూలుగా లేదనే విషయం మరోసారి ప్రూవ్ అయ్యింది. అమెరికన్ పాపులర్ షో 'ఎన్.బి.ఎ.' గేమ్ లో ఛీర్ లీడర్స్ ఏకంగా 'పుష్ప –2'లోని వస్తున్నాయ్ పీలింగ్స్ పాటకు స్టెప్పులేసి అలరించారు. దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది. ఇండియన్ సినిమా ఒకటి గ్లోబల్ స్టేజ్ లో ఏ పొజిషన్ కు చేరుకుందో చెప్పడనికి ఇదో గొప్ప ఉదాహరణ. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ ఎవరితో సినిమా చేసినా... అది సంచలనం అవుతుందనడంలో సందేహం లేదు.

# ఎస్ఎస్ఎంబీ–29లో మహేష్ న్యూలుక్




టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇక ఈ సినిమా అప్‌డేట్‌ల కోసం అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మహేశ్ కొత్త లుక్‌కి సంబంధించి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాజమౌళితో పాటు ఈ సినిమా కోసం మహేశ్ కూడా బాగా కష్టపడుతున్నారు. ఇప్పటికే జట్టు గడ్డం పెంచేసి లుక్స్ మొత్తం మార్చేసిన మహేశ్ తాజాగా జిమ్‌లో వర్కౌట్స్? చేస్తున్నాడు. అయితే మహేశ్ జిమ్‌లో ఎక్సర్‌సైజ్ అనంతరం అద్దం ముందుకు వెళ్లి తన లుక్‌ని చూసుకుని బయటకు వెళ్లే వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో జుట్టు మొత్తం వదిలేసి రగ్గడ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. దీంతో ఈ వీడియో ఒక్కసారిగా సోషల్ మీడియాలో ట్రెండింగ్?లోకి దూసుకెళ్లింది. ఇక వీడియో చూసిన అభిమానులు బాబు కొత్త లుక్ అదుర్స్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుండగా.. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుంది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.